తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, ఫిబ్రవరి 13, 2026 | సంపుటి-2 సంచిక-55 పేజీలు-8
The Largest Readers Local Digital Daily

## కౌంటింగ్ కేంద్రాల్లో
# పటిష్ట భద్రత

- ప్రతి వ్యక్తి ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి
- చెల్లుబాటు అయ్యే అనుమతి పత్రాలు ఉన్నవారికే ప్రవేశం
- ఊరేగింపు,విజయోత్సవ ర్యాలీలు,డిజేలకు అనుమతి లేదు
- కౌంటింగ్ కేంద్రాల వద్ద భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 163 అమలు
- జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస రావు

3







## రామాయంపేట మున్సిపల్
# పీఠం ఎవరికో?

- మెజార్టీ వైపు కాంగ్రెస్?
- నేడు తేలనున్న 12 వార్డుల భవితవ్యం
- 12 వార్డుల్లో సుమారు ఐదు కోట్ల వరకు అభ్యర్థుల ఖర్చు

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులకు జరిగిన ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో రాజకీయ ఉత్కంఠ తారాస్థాయికి చేరుకుంది. బుధవారం ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ అనంతరం అన్ని పార్టీల శ్రేణులు ఫలితాలపై లెక్కలు వేసుకుంటూ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఓటర్ల తీర్పు ఎటు వైపు మొగ్గుచూపిందన్నది నేడు జరగనున్న ఓట్ల లెక్కింపుతో స్పష్టతకు రానుంది. ఒకవేళ కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ రాకపోతే, బీఆర్ఎస్–బీజేపీ కలిసి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునే అవకాశాలు కూడా లేకపోలేదని రాజకీయ విశ్లేషణలు సూచిస్తున్నాయి.

రామాయంపేట, (సిరి న్యూస్)

4



## అంతు చిక్కని
# ఓటరు నాడి!

- బ్యాలెట్ బాక్సులలో అభ్యర్థుల అవితవ్యం..
- కోటి రూపాయల ఖర్చు వరించేది ఎవరినో
- గెలుపు ఓటముల పైన తర్జనభజన

6

## కార్మిక రంగానికి ఉరితాళ్లుగా
# నూతన చట్టాలు



- ఉద్యోగ భద్రత లేని నూతన కార్మిక చట్టాలను ఉపసంహరించు కోవాల్సిందే
- పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేయడం దారుణం
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- దేశవ్యాప్త సమ్మె ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

2



పటాన్ చెరు, ఫిబ్రవరి 12, (సిరి న్యూస్) : కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం త్వరలో అమలు చేయబోతున్న నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక రంగానికి ఉరితాళ్లు గా మారబోతున్నాయని.. వీటిని వెంటనే ఉపసంహరించు కోక పోతే కార్మిక వర్గాల నుండి నిరంతర నిరసన ఎదుర్కోవాల్సి వస్తుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. కేంద్ర ప్రభు త్వం ప్రవేశ పెట్టబోతున్న నూతన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం బి ఆర్ టి యు ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణం లోని ఐలా కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ ని ఎమ్మెల్యే జిఎంఆర్ జెండా ఊపి ప్రారంభించారు.



# కార్మిక రంగానికి ఉరితాళ్లుగా
# నూతన చట్టాలు

- ఉద్యోగ భద్రత లేని నూతన కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాల్సిందే
- పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేయడం దారుణం
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- దేశవ్యాప్త సమ్మె ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు, ఫిబ్రవరి 12, (సిరి న్యూస్):** కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం త్వరలో అమలు చేయబోతున్న నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక రంగానికి ఉరితాళ్లు గా మార బోతున్నాయని.. వీటిని వెంటనే ఉపసంహరించు కోక పోతే కార్మిక వర్గాల నుండి నిరంతర నిరసన ఎదుర్కోవాల్సి వస్తుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న నూతన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం బి ఆర్ టి యు ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణం లోని ఐలా కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ ని ఎమ్మెల్యే జిఎంఆర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ







ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక గా నిలుస్తున్న కార్మిక లోకాన్ని అణిచి వేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కార్మికుల ప్రాథమిక హక్కులను కాలరాస్తు, పరిశ్రమలలో యూనియన్లు లేకుండా చేసి, పెట్టుబడి దారి వర్గాలకు అనుకూలంగా నూతన లేబర్ కోడ్లు రూపొందించిందని దుయ్యబట్టారు. వీటిని అమలు చేసేందుకు 2025 డిసెంబర్ శీతాకాల సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చు కోకపోతే. దేశ వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు కార్మికుల సిద్ధ మవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, బి ఆర్ టి యు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివ శంకర్ రావు, కార్మిక నాయ కులు నర్రా బిక్షపతి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, మాదిరి పృథ్వీరాజ్, చంద్రశేఖర్, ఆయా పరిశ్రమల కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.






# కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత

- ప్రతి వ్యక్తి ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి
- చెల్లుబాటు అయ్యే అనుమతి పత్రాలు ఉన్నవారికే ప్రవేశం
- ఊరేగింపు,విజయోత్సవ ర్యాలీలు,డిజేలకు అనుమతి లేదు
- కౌంటింగ్ కేంద్రాల వద్ద భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 163 అమలు
- జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస రావు

**మెదక్, ఫిబ్రవరి 12(సిరిన్యూస్) :** మెదక్ మున్సిపాలిటీ కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం జరగనున్న నేపథ్యంలో వేస్లీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు గురువారం పర్యిలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సెంటర్‌లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.కౌంటింగ్ సెంటర్‌లోకి ప్రవేశించే ప్రతి వ్యక్తిని కచ్చితంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. చెల్లుబాటు అయ్యే అనుమతిపత్రాలు ఉన్నవారికే ప్రవేశం కల్పించాలని, ఇతరులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు. మహిళా అభ్యర్థులను మహిళా సిబ్బందిచే మాత్రమే తనిఖీ చేయాలని ప్రత్యేకంగా సూచించారు. మొబైల్ ఫోన్లు, ఇతర పరికరాలను కౌంటింగ్ సెంటర్‌లోకి అనుమతించబోమని తెలిపారు. భద్రతా పరంగా విధించిన నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిపక్షపాతంగా, నిబద్ధతతో వ్యవహరించాలని, ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. అభ్యర్థులు మరియు వారి ఏజెంట్లు పోలీసులచే కేటాయించిన ప్రదేశాల్లో మాత్రమే వాహనాలు పార్క్ చేయాలని సూచించారు. భద్రతా సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 163 అమలులో ఉంటుందని, నాలుగురికి మించి గుంపుగా చేరడం నిషేధమని తెలిపారు. ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చడం, ఊరేగింపులు నిర్వహించేందుకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. గొడవలు, అల్లర్లు సృష్టించే వారిపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడుతూ ఎన్నికల ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

## కౌంటింగ్ కు ఏర్పాటు పూర్తి

- సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

**రామాయంపేట, ఫిబ్రవరి 12 (సిరి న్యూస్)** రామాయంపేటలో మున్సిపల్ ఎన్నికల్ కౌంటింగ్ కు అన్ని ఏర్పాటు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం నాడు రామాయంపేట మున్సిపల్ ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఆర్డీవో ,మున్సిపల్ కమిషనర్ లతో కలసి పరిశీలించారు. కౌంటింగ్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..ఎన్నికల సంఘం నియమాలను పాటించి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పక్రియ జరగాలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామని,రేపు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అయితుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శాంతి భద్రతకు భంగం కలుగకుండా చర్యకు చేపడుతున్నామన్నారు. కౌంటింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట తాసిల్దార్ రజనీకుమారి,ఆర్డీవో రమాదేవి, ఇతర అధికారులు ఉన్నారు





## కౌంటింగ్ లో ఆర్వోల పాత్ర కీలకం

**జిల్లా ఎన్నికల అధికారి, కలెకర్ రాహుల్ రాజ్**

**మెదక్ ఫిబ్రవరి, 12 (సిరి న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఆర్వోలు, సూపర్వైజర్లు,అసిస్టెంట్ సూపర్వైజర్లు ,మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ ఎన్నికల అధికారులకు సూచించారు. గురువారం వెస్లీ పాఠశాలలోని మున్సిపల్ ఎన్నికల స్ట్రాంగ్ రూమును, కౌంటింగ్ హాలును జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్ , డిఎస్పీ ప్రసన్నకుమార్,ఆర్డీవో రమాదేవితో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ సిబ్బందికి పలు సూచనలు,సలహాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..స్ట్రాంగ్ రూమ్ కు పోలీస్ మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కౌంటింగ్ రోజు ఆర్వోలు, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు,రాజకీయ పార్టీల నాయకులు,ఉదయం 5:45 లోపల కౌంటింగ్ కేంద్రంలో ఉండాలన్నారు. కౌంటింగ్ హాలులో ఫోను అనుమతి లేదన్నారు. ఓట్ల లెక్కింపు రౌండ్ల వారీగా, టేబుల్ వారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి,ఆర్వో లు, సూపర్వైజర్లు అసిస్టెంట్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.




# రామాయంపేట మున్సిపల్ పీఠం ఎవరికో?



- **మెజార్టీ వైపు కాంగ్రెస్?**
- **నేడు తేలనున్న 12 వార్డుల భవితవ్యం**
- **12 వార్డుల్లో సుమారు ఐదు కోట్ల వరకు అభ్యర్థుల ఖర్చు**

రామాయంపేట, ఫిబ్రవరి 12 (సిరి న్యూస్) : రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులకు జరిగిన ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో రాజకీయ ఉత్కంఠ తారాస్థాయికి చేరుకుంది. బుధవారం ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ అనంతరం అన్ని పార్టీల శ్రేణులు ఫలితాలపై లెక్కలు వేసుకుంటూ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఓటర్ల తీర్పు ఎటు వైపు మొగ్గుచూపిందన్నది నేడు జరగనున్న ఓట్ల లెక్కింపుతో స్పష్టతకు రానుంది.

## రామాయంపేటలో కాంగ్రెస్ పైచేయి

రామాయంపేట మున్సిపల్ పీఠం కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 12 వార్డుల్లో 7 నుంచి 8 స్థానాలు కాంగ్రెస్ దక్కించుకునే అవకాశం ఉన్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ రాకపోతే, బీఆర్ఎస్-బీజేపీ కలిసి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునే అవకాశాలు కూడా లేకపోలేదని రాజకీయ విశ్లేషణలు సూచిస్తున్నాయి. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో బుధవారం జరిగిన ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొన్నప్పటికీ, మెజారిటీ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకే విజయావకాశాలు ఉన్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ రెండో స్థానంలో ,బీజేపీ మూడో స్థానంలో నిలిచే సూచనలు కనిపిస్తున్నాయి.

ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీలు హోరాహోరీగా తలపడ్డాయి. బీజేపీ తరఫున కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావును రప్పించి భారీ బహిరంగ సభ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో పలుమార్లు విస్తృత ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున మాజీ మంత్రి హరీష్‌రావు భారీ సభ నిర్వహించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఎవరికి వారే తమ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం ముమ్మరం చేశారు.

## విచ్చలవిడి డబ్బు , మద్యం పంపిణీ

ఈసారి జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రామాయంపేట్ ఎప్పుడు లేని విధంగా డబ్బులు, మద్యం బాటిల్లను అభ్యర్థులు పంపిణీ చేశారు. 12 వార్డుల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్ ,బిజెపి అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభివృద్ధి కూడా నిలబడ్డారు. దాదాపుగా అన్ని వార్డుల్లో డబ్బులు ,మద్యం ఏరులై ప్రవహించింది. ఇంత జరిగిన ఏ ఒక్కరి వద్దనుండి డబ్బులు దొరకక పోవడం గమనించదగ్గ విషయం. వార్డుల్లో ఎంతమంది ఓటర్లు ఉన్నారు వారు ఎక్కడెక్కడ ఉన్నారు అనే పూర్తి సమాచారాన్ని పోటీ చేసే అభ్యర్థులు ముందుగానే తెలుసుకున్నారు. దీంతో వారి పని సులభతరమైంది. అభ్యర్థి తరపున వారి వారి స్నేహితులు ఓటర్లకు ఫోన్ పే,గూగుల్ పే ద్వారా 1000 నుండి 10000 వరకు పంపించారని సమాచారం. ఒక్క ఫోన్ ద్వారా డబ్బులు పంపిస్తే దొరికి అవకాశం ఉన్నందున ఐదు ..ఆరు ..ఫోన్లో నుండి డబ్బులు పంపిణీ జరిగినట్టు తెలుస్తుంది. దాదాపుగా 12 వార్డుల్లో అభ్యర్థులు ఐదు కోట్ల వరకు ఓటర్లకు పంపిణీ చేసినట్లు తెలుస్తుంది. కనీసం 20 లక్షల నుండి 50 లక్షల వరకు ఒక్కో అభ్యర్థి ఖర్చు చేసినట్లు సమాచారం. రామాయంపేటలో ఎన్నికలు ఈసారి డబ్బులకు, మంచితనానికి మధ్య పోటీ జరిగింది.. డబ్బులు గెలిపిస్తుందా? లేక మంచి తనంతో చేసిన అభివృద్ధి గెలిపిస్తుందో వేచి చూడాల్సిందే మరి.. కొన్ని వార్డుల్లో కఠిన పోటీ నెలకొన్నట్లు సమాచారం. విచ్చలవిడిగా డబ్బుల పంపిణీ,స్థానిక సమస్యలు, అభివృద్ధి హామీలు, పార్టీ బలం——ఇవన్నీ కలిపి ఓటర్లు ఎవరిని ఆశీర్వదించారన్నది ఆసక్తికరంగా మారింది. కొన్ని వార్డుల్లో స్వల్ప తేడాతో ఫలితాలు తేలే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. మున్సిపల్ పీఠం దక్కించుకోవాలంటే కనీస మెజారిటీ కీలకం కావడంతో 12 వార్డుల్లో ఎవరికెంత ఆధిపత్యం దక్కుతుందన్నదే ప్రధాన చర్చగా మారింది. 12 వార్డుల్లో ఏడు వార్డు లు ఏ పార్టీ సంపాదించుకుంటే ఆ పార్టీకి మెజార్టీ సిద్ధిస్తుంది. ఒకే పార్టీకి స్పష్టమైన మెజారిటీ వస్తుందా? లేక హంగ్ పరిస్థితి నెలకొంటుందా? అన్నది ఫలితాల వరకు చెప్పలేని పరిస్థితి నెలకొంది. మాయంపేట మున్సిపల్ ఎన్నికలు ముగియడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు క్యాంపులకు తరలివెళ్లినట్లు సమాచారం. 12 వార్డులకు సంబంధించిన బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను ఆయా పార్టీల నాయకులు రహస్య ప్రాంతాలకు తరలించినట్లు తెలుస్తోంది. శుక్రవారం జరగనున్న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో గెలుపోటములపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఫలితాలు వెలువడి ప్రమాణ స్వీకారం జరిగే వరకు అభ్యర్థులు క్యాంపుల్లోనే ఉండనున్నట్లు సమాచారం. మొత్తంగా రామాయంపేటలో రాజకీయ వేడి మరింత పెరిగింది. 12 వారుల తీర్పు ఎవరికి అనుకూలిస్తుందో, మున్సిపల్ పీఠం ఎవరి ఖాతాలో పడుతుందో నేడు తేలనుంది.



# ఐదు మున్సిపాలిటీలలో
# గులాబీ జెండా ఎగరేస్తున్నాం



- ప్రతి ఓటు కీలకమే
- కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండండి
- కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం

**పటాన్ చెరు, పిబ్రవరి 12, (సిరి న్యూస్) :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో, మాజీ మంత్రి వర్యులు కేటీఆర్, హరీష్ రావుల నాయకత్వంలో పటాన్ చెరు నియోజకవర్గ పరిధి లోని ఐదు మున్సిపాలిటీ లలో గులాబీ జెండా ఎగురవేసి, కెసిఆర్ కి గిఫ్టుగా అందిస్తామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గం పరిధిలోని ఇంద్రేశం, ఇస్నాపూర్, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపాలిటీ లలో బిఆర్ఎస్ నుండి ఎన్నికల బరిలో దిగిన కౌన్సిలర్ అభ్యర్థులు, సీనియర్ నాయకులు, కౌంటింగ్ ఏజెంట్లతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు జరగనున్న మున్సిపల్ ఓట్ల లెక్కింపు లో కౌన్సిలర్ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు నిర్దేశించిన సమయంలోగా హాల్ లోకి వెళ్లాలని సూచించారు. కౌంటింగ్ జరిగే సమయంలో ప్రతి ఓటును నిశితంగా పరిశీలించాలని, ఏదైనా సందేహం అనిపిస్తే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని తెలిపారు. గెలుపు ధ్రువీకరణ పత్రం అందించే వరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అధిష్టానం సూచనలకనుగుణంగా గెలిచిన అభ్యర్థులందరూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాంపులకు చేరుకోవాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల ప్రలోభాలకు ఎట్టి పరిస్థితిలో లోను కాకూడదని, అధిష్టాన నిర్ణయాన్ని ఉల్లంఘిస్తే పదవి కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి మున్సిపల్ పరిధి లోని సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అభ్యర్థులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. బూటకపు హామీలు. మోసపూరిత ప్రకటనలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన రెండున్నర సంవత్సరాలుగా ప్రజలకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. 6 గ్యారంటీలను అమలు చేయకపోవడంతో పాటు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ అభివృద్ధి సంక్షేమాలను తుంగలో తొక్కిందని ఆరోపించారు. ప్రజలు తిరిగి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, ఇందుకు అనుగుణంగానే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ మాణిక్యం, మాజీ ప్రజా ప్రతినిధులు శంకర్ యాదవ్, సపాన దేవ్, సుధాకర్ రెడ్డి, బాల్ రెడ్డి. గోవర్ధన్ రెడ్డి. కుమార్ గౌడ్. వెంకటేష్, అంజయ్య యాదవ్, దేవానందం, తుమ్మల పాండురంగ రెడ్డి, యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, సుధాకర్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, నరసింహ గౌడ్, పృథ్వీరాజ్, లియకత్, హమీద్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కౌంటింగ్ కు ఏర్పాట్లు పూర్తి

**పటాన్ చెరు, పిబ్రవరి 12 (సిరి న్యూస్) :** పటాన్ చెరు నియోజక వర్గంలో ఉన్న ఐదు మున్సిపాలిటీలలో ఉదయం 8:00 గంటలకు ఎలక్షన్ కౌంటింగ్ ప్రారంభం కానుంది. అందు కోసంఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఇస్నాపూర్ మున్సిపల్ ఓట్లు జిల్లా పరిషత్ హై స్కూల్ ఇస్నాపూర్ లో లెక్కించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంద్రేశం మున్సిపల్ ఓట్లు పెద్ద కంజర్ల లో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల లో లెక్కించ నున్నారు. జిన్నారం మున్సిపల్ ఓట్లు జిన్నారం జిల్లా పరిషత్ హై స్కూల్ లో లెక్కించ నున్నారు. గుమ్మడిదల మున్సిపల్ ఓట్లు జిల్లా పరిషత్ హై స్కూల్ గుమ్మడిదల లో లెక్కించేందుకు ఏర్పాట్లు చేశారు. గడ్డ పోతారం



మున్సిపల్ ఎన్నికల ఓట్లు గడ్డ పోతారం జిల్లా పరిషత్ హై స్కూల్ లో లెక్కించ నున్నారు. ఎలక్షన్ కౌంటింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల లోపల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు అధికారులు జరుగకుండ 144 సెక్షన్ విధించారు. అందుకు అనుగుణంగా కూడా పోలీస్ అధికారులు ఏర్పాట్లు చేశారు. గురు వారం నాడు కౌంటింగ్ కు సంబంధించి సిబ్బంది కి శిక్షణ ఇచ్చారు..

# కౌంటింగ్ కు అందరూ సహకరించాలి

- ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి
- ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున
- ర్యాలీలు డీజేలకు అనుమతి లేదు



**నర్సాపూర్ ఫిబ్రవరి 12 (సిరి న్యూస్) :** బి.వి.ఆర్.ఐ.టి కళాశాల, నర్సాపూర్ లో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నేడు ఉండడంతో పోలీస్ శాఖ తగు సూచనలు జారీ చేసింది

**200 మీటర్ల బయట ఉండాలి** అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే కౌంటింగ్ సెంటర్‌కు 200 మీటర్ల పరిధిలో ప్రవేశం ఉంటుంది. సెల్ ఫోన్లు అనుమతి లేదు ఇతర వ్యక్తులకు ప్రవేశం లేదు.. పార్కింగ్ కౌంటింగ్ కేంద్రానికి వచ్చే వారు తమ వాహనాలను వైపర్ కాలేజ్ దగ్గర ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే పార్క్ చేయాలనీ రోడ్డుకు ఇరువైపులా వాహనాలు పార్క్ చేసినట్లయితే, అట్టి వాహనాలపై కేసులు నమోదు చేయబడును.ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే విధంగా ఎటువంటి వాహనాలు నిలపరాదు.

**ఎన్నికల కోడ్ అమలు:**

మున్సిపల్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నది. కౌంటింగ్ అనంతరం గెలిచిన అభ్యర్థులు ఎటువంటి ర్యాలీలు, రోడ్డు షోలు, బాణాసంచా కాల్చడం,డీజేలు , లౌడ్ స్పీకర్లు, వాహన ర్యాలీలకు అనుమతి లేదు అని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు తీసుకున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం, ప్రేరేపించే పోస్టులు, గెలుపు-ఓటమి పై ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయరాదు. ఉల్లంఘిస్తే చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని (అందరూ పోలీసు శాఖకు సహకరించి కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు సహాయపడాలని నర్సాపూర్ ఎస్సై తెలిపారు..

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి

- పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలని కచ్చితంగా అమలు చేయాలి
- కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి కార్మికులను పర్మినెంట్ చేయాలి



**రామచంద్రపురం(సిరి న్యూస్ 12) :** కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దుచేసి అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని సిఐటియు నాయకులు నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఈఎస్ఐ రామచంద్రపురం హాస్పిటల్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కంటే పూర్వమే ఆంగ్లేయుల పాలనకు అప్పుడున్నటువంటి పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను ఈరోజు కేంద్ర ప్రభుత్వం,మోడీ సన్నిహితుల కోసం పెట్టుబడిదారుల కోసం కార్మికులని బలి పశువులు చేస్తూ బానిసలుగా మార్చుతూ కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చారని అన్నారు. 1886లో బడా పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 8 గంటల పని దినం కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకుంటే ఈరోజు 12 గంటలు పని చేయాలని మోడీ ప్రభుత్వం నిస్సిగ్గుగా చెప్పడం దుర్మార్గమన్నారు.కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా,సమ్మె చేసే హక్కు లేకుండా, యజమాన్యాలు ఏది చెపితే అది చేయాలనే ఒక దుర్మార్గపు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికులని బలి పశువులుగా చేస్తున్నారని ఆవేదన చెందారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేయాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని,కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి అందరినీ పర్మనెంట్ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.లేదంటే రాబోయే కాలంలో మోడీ కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళన,పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సురేష్, యాదయ్య,రామ్ రెడ్డి,రామ్ చందర్,పోచమ్మ,రామకృష్ణ, ముంతాజ్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు
# విజయస్ఫూర్తి కార్యక్రమం




**గజ్వేల్ ఫిబ్రవరి 12(సిరి న్యూస్)** సిద్దిపేట జిల్లా కేంద్రంలో బిస్మాట్ (బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) మరియు గురుకృప జూనియర్ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల అవగాహన కార్యక్రమం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలాయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఈ శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో పదవ తరగతి మొదటి మైలురాయని దానిని ఏకాగ్రతతో అధిగమించాలని ఉద్బోధించారు. ప్రతి ఏటా సిద్దిపేట జిల్లా తెలంగాణ రాష్ట్రంలో మార్చిలో జరిగే పదవ తరగతి ఫలితాల్లో మొదటి వరుసలో ఉంటుందని, అలాగే ఈ విద్యా సంవత్సరం కూడా మొదటి వరుసలో నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి, విజయం సాధించాలని సూచించారు. బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ మరియు గురుకృప కళాశాల వారిని అభినందించారు. అనంతరం కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరైన మామిడాల శ్రీనివాస్,రఘురాం,రమణారెడ్డి జగ్గు మల్లారెడ్డి వక్తలు మాట్లాడుతూ... మంచి ఫలితాలు రావాలంటే, అన్ని సబ్జెక్టులు కీలకమే అని అందుకోసం అన్ని సబ్జెక్టుల నిపుణులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అభినందనీయమని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్తలు శ్రీనివాస శర్మ, రవి,సత్యం, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, సికిందర్, వెంకటేష్ గంగారవేణి రవి తదితరులు మాట్లాడారు .అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి .ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు 500 మంది విద్యార్థులు పాల్గొనడం విశేషం. వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తల్లి దండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కౌంటింగ్ వద్ద తూప్రాన్
# పోలీస్ వారి సూచనలు



**తూప్రాన్ ఫిబ్రవరి 12 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం కౌంటింగ్ నిర్వహించే ప్రాంతం నోబుల్ కళాశాలలో నిర్వహించబడుతుంది.. ఈ సందర్భంగా ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల ఏజెంట్లు కౌంటింగ్ ఏజెంట్లు తూప్రాన్ పట్టణ ప్రజలకు తూప్రాన్ సర్కిల్ సిఐ రంగకృష్ణ మాట్లాడుతూ.. కౌంటింగ్ కేంద్రానికి వచ్చే వారందరూ తమ వాహనాలను లింగారెడ్డిపేట్ బస్టాండ్ సమీపంలో 200 మీటర్ల దూరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే నిలిపి వేయాలి.. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు పార్క్ చేసినట్లయితే సంబంధిత వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.. ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే విధంగా వాహనాలు నిలిపివేయడం పూర్తిగా నిషేధించబడింది.. 200 మీటర్ల నిషేధిత పరిధి కౌంటింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల పరిధి లోకి కేవలం అభ్యర్థులు ఎన్నికల ఏజెంట్లు మరియు కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం ఉంటుంది ఇతరులకు ప్రవేశం లేదు 200 మీటర్ల పరిధిలో సెల్ ఫోన్లు అనుమతించబడవు ఎన్నికల ప్రవర్తనా నియమావళిమున్సిపల్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున కౌంటింగ్ అనంతరం గెలిచిన అభ్యర్థులు ర్యాలీలు రోడ్డు షోలు బాణాసంచా కాల్చడం డీజేలు ఏర్పాటు చేయడం గుంపులుగా తిరుగుతూ ఉండరాదు మైక్‌లు లౌడ్‌స్పీకర్లు మరియు వాహన ర్యాలీలకు అనుమతి లేదు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం ప్రేరేపించే పోస్టులు ఉద్దేశపూరిత వ్యాఖ్యలు చేయడం నేరం ఉల్లంఘించినట్లయితే కేసులు నమోదు చేయబడతాయిగుంపులుగా చేరడం నినాదాలు చేయడం ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం నిషేధించబడింది ప్రజలందరూ పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించి కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని తూప్రాన్ సర్కిల్ సిఐ రంగాకృష్ణ సూచనలు చేశారు..

# అంతు చిక్కని ఓటర్ నాడి

- బ్యాలెట్ బాక్సులలో బంగారు భవిష్యం
- కోటి రూపాయల ఖర్చు వరించేది ఎవరినో
- గెలుపు ఓటముల పైన తర్జనభజన

**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 12 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికలలో ఏ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందన్న భీమా ఓటర్ అన్న నాడి చేతిలో ఉంది. కానీ ఓటర్ అన్న నాడీ ఏమిటి బ్యాలెట్ బాక్స్ లో అభ్యర్థుల బంగారు భవిష్యత్తు ఎలా నిక్షిప్తమైందో అన్న సస్పెన్సన్ అభ్యర్థుల్లో నెలకొన్నది. అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా ప్రచార పర్వాన్ని చేపట్టినప్పటికీ అంతిమంగా తుది ఫలితం ఎలా ఉంటున్నది అనేది అందరికీ ప్రామాణికంగా చెప్పుకోవచ్చు అయితే మున్సిపల్ ఎన్నికలలో డబ్బు మద్యం ఎంత మేరకు ప్రభావితం చేస్తుందనేది పక్కన పెడితే చాలా ముట్టుకు తమ వాళ్లలో పార్టీలకు సంబంధించిన అభిమానం ఉన్న ఓటర్లు సైతం ఉన్నారు. అదే విధంగా ఎవరు సమర్థవంతంగా తమ వార్డును చక్కదిద్దుతారనేది ఓటర్లు సైతం కొన్ని సందర్భాలలో అభిప్రాయాలను వ్యక్తం చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. తాము ఎవరిని ఎన్నుకుంటే తమ వార్డు అభివృద్ధి చెందుతుందని విషయాన్ని సైతం ఓటర్లు చర్చించుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ డబ్బు ప్రభావమా లేదా అభివృద్ధి ప్రభావమా అన్న విషయమై ఓటర్లు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే. లెక్కింపు సమయం దగ్గర పడడంతో ఎవరు గెలుస్తారన్న విషయం పక్కన ఉంటే అభ్యర్థి మాత్రం భయం గుప్పెట్లో ఉన్నారు. ప్రతి అభ్యర్థి లక్షల రూపాయల నుండి కోట్ల రూపాయల వరకు డబ్బులు ఖర్చు పెట్టారు కాబట్టి గెలిస్తే ఫలితం దక్కుతుంది లేదంటే నష్టాల పాలు కావడం ఖాయం అంటూ భయాందోళనకు గురవుతున్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**గజ్వేల్ ఫిబ్రవరి 12 (సిరి న్యూస్)** కొందపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమం జరిగింది అధికారులుగా. విద్యార్థుల్లో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలు, పరిపాలనా నైపుణ్యాలను వెలికితీసేలా ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహాచారీ, గ్రామ సర్పంచ్ కొయ్యడ వెంకటేశం గౌడ్ పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులు చూపిన ప్రతిభ, ఆత్మవిశ్వాసాన్ని కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు కార్యక్రమంలో భాగంగా డీఈఓ గా పోతుగంటి మన్విత్ తేజ్ ఎంఈఓ గా ప్రభు కుమార్ ప్రధానోపాధ్యాయురాలు జెస్సి ఉపాధ్యాయులుగా సాత్విక, హిమశ్రీ, శివకుమార్, హాసిని, మణిదీప్ రెడ్డి, పిఈటి గా కార్తీక్ అటెండర్ గా హేమంత్ తమ తమ పాఠశాల విధులను సక్రమంగా ఒక్కరోజు పూర్తి చేశారు అనంతరం బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమం లో గ్రామ వార్డు మెంబర్లు,రాజు, నాగయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నవిత, విశ్రాంత ఉద్యోగి సుభాష్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## మానసిక వేదనతో యువకుడు ఆత్మహత్య

**కొల్చారం ఫిబ్రవరి 12 (సిరి న్యూస్) :**మానసిక వేదనతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కిష్టాపూర్ లో గురువారం జరిగింది. ఎస్సై అహ్మద్ మోహియుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మల్కే సత్యనారాయణ (37 )కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు .అతని తల్లిదండ్రులకు 15 సంవత్సరాల క్రితం మరణించగా, భార్య ఐదు సంవత్సరాల క్రితం అతని వదిలేసి వెళ్ళిపోయింది. నాలుగు సంవత్సరాల సంవత్సరాల కుమారునితో అతడు జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో తల్లిదండ్రులు చనిపోయారని ,భార్య వదిలేసిందని బంధువుల దగ్గర చెప్పుకుంటూ బాధపడేవాడు. గురువారం ఉదయం ఇంట్లో నుంచి బయలుదేరిన సత్యనారాయణ ఊరు చివరలోని చెట్టుకు ఉరి వేసుకున్నాడు. గ్రామస్తులు చూసి బంధువులకు సమాచారం అందించగా బంధువులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేశారు. మృతుని మేన బావమరిది నరేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## శ్రీ గురు పీఠం శ్రీ దత్తాత్రేయ స్వామి శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

- ట్రస్ట్ చైర్మన్ పెద్దగోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ పుణ్య దంపతులు

**శివంపేట్ ఫిబ్రవరి 12 ( సిరి న్యూస్) :**<శివ్వంపేట మండలం గూడూరు లో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ దత్తాత్రేయ స్వామి శిరిడి సాయిబాబా ఆలయాల మందిరాలను నిర్మించి భక్త జనులకు దర్శన భాగ్యం కల్పించిన గుడూర్ గ్రామానికి చెందిన శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని రమాదేవి శివకుమార్ గౌడ్, శ్రీ గురు పీఠంలో శ్రీ దత్తాత్రే మహా స్వామి పంచాయతనం మరియు శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయంలో గురువారం సందర్భంగా భక్తులకు అభిషేక అర్చనలు, దత్తాత్రేయ స్వామి స్తోత్రం పఠణము, దత్తాత్రేయ స్వామి హారతి ఆలయ పూజారులు శక్తి తివారి ఆశు తివారి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్ర సాదాలు అందజేశారు. స్వామివారి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయనికి వచ్చిన భక్తులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పెద్దగౌని స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, రాజ్యంబిక్షపతి యాదవ్, పెద్ద గోని శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ గౌడ్ శెట్టిపల్లి బిక్షపతి గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక యువకుడు ఆత్మహత్య

**కొల్చారం ఫిబ్రవరి 12 (సిరిన్యూస్) :** అప్పుల బాధ తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న చేసుకున్న సంఘటన గురువారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తాలో జరిగింది. ఎస్సై అహ్మద్ మోహియోద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సంపంగి ప్రవీణ్ (27 )కులవృత్తి వడ్డెర పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మృతునికి అన్న ప్రశాంత్ 8 నెలల క్రితం మంబోజి పల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ప్రవీణ్ తల్లి ఎల్లమ్మ కలిసి జీవిస్తున్నాడు. ఇంటి మీద తీసుకున్న రుణం ,అలాగే డ్వాక్రా గ్రూపులలో తీసుకున్న రుణం నెల నెల కట్టడానికి కుటుంబం ఇబ్బందులు పడుతుంది. అన్న మరణించడంతో ఒక్కని సంపాదన సరిపోక కుటుంబం గడవడం కష్టంగా మారింది. ఈ క్రమంలో అప్పులు ఎలా తీర్చాలని మదనపడేవాడు. గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ప్రవీణ్ ఆత్మహత్య చేసుకున్నారు. మృతుని తల్లి ఎల్లమ్మ ఫిర్యాదు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు...

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి




- వ్యవసాయ రైతు వ్యతిరేక విధానాలు నశించాలి
- దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం
- సీఐటీయూ మండల కన్వీనర్ సువర్ణ, విజయలక్ష్మి

**శివంపేట్ ఫిబ్రవరి 12 ( సిరి న్యూస్)** కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నశించాలి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని రైతాంగ సమస్యను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం శివ్వంపేట మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో రామాలయం దేవాలయం నుండి ర్యాలీ నిర్వహించి తూప్రా నర్సాపూర్ ప్రధాన రహదారిపై దాదాపు గంటకు పైగా ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని వి.భ.జీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు, అంగన్వాడీ వర్కర్స్, వివోఏ, ఆశ వర్కర్స్, మధ్యాహ్నం భోజనం, ఆర్పీలు ,హాస్పిటల్ వర్కర్స్, భవన నిర్మాణ,హమలి కార్మికుల, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారికి కనీస వేతనం 26000 నిర్ణయించాలని ఆశలకు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించి వేతనాలు ఇవ్వాలని , వివో ఏ ఆర్ పి లకు. సెర్ప్ ద్వారా కనీస వేతనం నిర్ణయించి ఇవ్వాలని అన్నారు, గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భావన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పరిరక్షించాలని, పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు,కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం ప్రతి కార్మికుడికి కల్పించాలని కార్మిక హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్క కార్మికులు పోరాటంలో పాల్గొనాలని పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఉదయం నుండే శివ్వంపేట మండలంలో ఉన్న పలు పరిశ్రమలను బందు చేయించడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్, ఆశ వర్కర్ల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు, గోపమ్మ, రేణుక. మధ్యాహ్న భోజనం యూనియన్ నాయకురాలు దుర్గమ్మ. మిషన్ భగీరథ రంగంనాయకులు స్వామి, వెంకటేష్, ప్రభాకర్,కుమార్,మాధవి ,నిర్మల,బాలకృష్ణ, నర్సింలు ివిధ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు..




# కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్




**తూప్రాన్ ఫిబ్రవరి 12సిరి న్యూస్:**
తూప్రాన్ డివిజన్ పరిధిలోని మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట్ గ్రామ పరిధిలోని నోబుల్ ఫార్మసీ కాలేజ్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సెంటర్ ను గురువారం రోజు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రతి కౌంటర్ దగ్గర కౌం టింగ్ పకడ్బందీగా నిర్వహించాలని నియమాలను పాటించాలన్నారు కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య,ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి తూప్రాన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

### శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్
# జయంతిని విజయవంతం చేయండి

- శివంపేట్ మండల గిరిజన నాయకులు



**శివంపేట ఫిబ్రవరి 12 ( సిరి న్యూస్) :** శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి రోజైన ఫిబ్రవరి 15న జరిగే బంజారా సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలని మండల గిరిజన సోదరులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గిరిజన సోదరులు మాట్లాడుతూ ముందుగా సేవాలాల్ మహారాజ్ దేవాలయానికి స్థలం కేటాయించినందుకు అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు. సేవాలాల్ జయంతిని హెడ్ క్వార్టర్ శివంపేట నుండి విజయోత్సవ ర్యాలీ ప్రారంభమవుతుంది కావున గిరిజన సోదరులందరూ కూడా శివంపేట హెడ్ క్వార్టర్ కు రాగలరని గిరిజన సోదరులు అందరూ కూడా పెద్ద ఎత్తున విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

# కష్టపడి ఇష్టంతో చదివితేనే ఉత్తమ ఫలితాలు వస్తాయి



**వెల్దుర్తి, ఫిబ్రవరి 12, (సిరి న్యూస్) :** గురువారం పదవ తరగతి విద్యార్థులకు యూనివర్సల్ కెమికల్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ నాళ్ళ చెరువు రమేష్ గౌడ్ తో రోల్ మోడల్ ప్రేరణ తరగతులు చెప్పించడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులకు నాలాచెరువు రమేష్ యెల్దుర్తి ఒక మంచి రోల్ మోడల్.అని చెప్ప వచ్చు. ఆయన కష్టపడి చదివి, పట్టుదలతో జీవితంలో ఎదిగిన వ్యక్తి. విద్యకు ఇచ్చే ప్రాధాన్యత, క్రమశిక్షణ, మంచి విలువలు ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టాయి.అయన కు ఎలాంటి కష్టాలు వచ్చినా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగిన తత్వం విద్యార్థులకు ఆదర్శం. ప్రతి సంవత్సరం 10వ తరగతి లో ప్రథమ, ద్వితీయ,తృతీయ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు యాబై వెయ్యిలా నగదు బహుమతి అందజేసే మంచి మనసు గల వ్యక్తి రమేష్ గౌడ్ అందుకే పదవ తరగతి విద్యార్థులు ఆయనను రోల్ మోడల్గా తీసుకుని, కష్టపడి చదివి తమ లక్ష్యాలను సాధించాలి అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సాంబయ్య తెలియజేశారు. రమేష్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున ఒత్తిడికి లోను కాకుండా, భయాందోళనలకు గురి కాకుండా పరీక్షలు రాయాలని తెలియజేశారు. అంతేకాకుండా ఈ సంవత్సరం కూడా పదిలో ఉత్తీర్ణులైన ముగ్గురికి నగదు పురస్కారం అందిస్తానని ఆయన అన్నారు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహా రెడ్డి, చార్లెస్, అమూల్య, జయసుధ, పద్మజ, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నేడే మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్



**తూప్రాన్ ఫిబ్రవరి 12 సిరి న్యూస్** :తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ లో భాగంగా శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు తూప్రాన్ డివిజన్ పరిధిలోని మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట్ గ్రామ పరిధిలో ని నోబుల్ ఫార్మాసి కాలేజీ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సెంటర్ వద్ద శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా బి ఎన్ ఎస్ ఎస్ 2023 సెక్షన్ 163 అమలులో ఉంటుంది కావున కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా ఉదయం 6 రు గంటల నుండి కౌంటింగ్ పూర్తయ్యే వరకు కౌంటింగ్ సెంటర్ పరిధిలో నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని కర్రలు రాళ్లు ఇటుకలు గొలుసులు ఐరన్ రాడ్లు ఆయుధాలు తీసుకురావడం నిషేధం అని ఆర్ డి ఓ జయ చంద్రా రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు ప్రజలు సహకరించి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరగడానికి సహకరించవలసిందిగా సూచించారు..

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.